విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాడిపర్తి తాతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద శనివారం పీవీఎన్‌డి ప్రసాద్ సభాధ్యక్షులుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక బకాయిలపై ఆక్రందన దీక్షలు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక పరమైన బకాయిలు, ఆర్జిత సెలవు బకాయిలు, జీవిత బీమ బకాయిలు, పిఎఫ్, సిపిఎస్ బకాయిలు, డిఎ బకాయిలు, వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 11వ పిఆర్సి బకాయిలు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ ఉన్నాయన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో అనేక పర్యా యాలు వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నేటి వరకు ఏ విధమైన ఉపయోగం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వారి కుటుంబ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం, పిల్లల వివాహాల కోసం ఎదురు చూస్తున్నారని,ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షా 70 వేల మంది ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం. చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్, ఓ ఎల్ రావు వీరికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీక ఇమ్మానియేల్, ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు, రాష్ట్ర కౌన్సిలర్ కొమ్ము ప్రసాద్, ఏ. సత్యవంతు, కృష్ణమోహన్, సుధాకర్, ఐ. నాగేశ్వరరావు, బొక్కినాల కృష్ణ, ధనరాజ్ అన్ని మండలాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నాట్య కళాపీఠాన్ని సందర్శించిన కమిషనరేట్ డీపీఓ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యం అజరామరమని, తరాలు మారినా వన్నె తగ్గని కళని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయ డిపిఓ కే శ్రీదేవి పేర్కొన్నారు. కూచిపూడిలోని పిఎస్ తెలుగు విశ్వ విద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో శనివారం నాటి, నేటి నాట్య దిగ్గజాల జీవిత విశేషాలు కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ద్వారా తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నాట్యం దశదిశల వ్యాప్తి చెందడానికి అవిరళ కృషి సలిపిన మహామహులైన నాట్యకళాకారులకు నివాళులర్పించారు. అనంతరం నాట్యాచార్యుల ఇలవేలు పైన శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి సన్నిధిలో కొంతసేపు గడిపి అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజలులో పాల్గొన్నారు. ఈమెతో పాటు కూచిపూడి పంచాయతీ గ్రేడ్ వన్.కార్యదర్శి ఇస్లావత్ భవాని, జూనియర్ అసిస్టెంట్ ఏ.ఫణీంద్ర, శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు వై.వి.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎస్పీ జాషువా

విశాలాంధ్ర-మచిలీపట్నం : విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రాణాలు వదిలిన పోలీస్ సిబ్బందిని అందరం గౌరవించాలని ఎస్పీ పి.జాషువా అన్నారు. స్థానిక జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీసుల విధినిర్వహణ అనేది ఒక ఛాలెంజ్‌తో కూడుకున్నదని అందరం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఉండడం మన పోలీసుల కర్తవ్యం అని విధులు నిర్వహిస్తూ ప్రాణాలు పోగొట్టుకున్న మన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతని ఆమె కొనియాడారు. తొలుత ఎస్పీ అమరవీరుల స్మారకస్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. గత సంవత్సర కాలంలో విధి నిర్వహణలో మృతి చెందిన 11 మంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి కోనేరుసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్పీలు, సీఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

40వ రోజుకు చేరుకున్న దీక్ష

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ రాష్ట్రం కుటిలత్వంతో, నీచ రాజకీయాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నడుపుతున్నాడే తప్ప ఈ రాష్ట్రానికి ఏ విధమైన మేలు చేయడం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తీవ్రంగా విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన దీక్షలు శనివారానికి 40 రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లాంటి మహోన్నత వ్యక్తి ఎక్కడ ఉండరని, కేవలం జగన్ చేస్తున్న అరాచకాన్ని నిలదీస్తున్నారని కక్షతోటే చంద్రబాబు నాయుడు జైల్లో పెట్టడం జరిగిందని, ఆయన నిప్పులాంటి మనిషిని త్వరలోనే బయటికి వస్తారని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యం, కుంచె నాని, ఇలియాస్ పాషా, వెంకన్న, తలారి రాంబాబు, తలారి సోమశేఖర్, అజీమ్, రమేష్, శివకోటి రాజేంద్ర ప్రసాద్, మెట్టు సూరి, బోడు నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజ-2 సచివాలయ పరిధిలోని గ్రామాలలో శనివారం శ్రీ పేకేటి నరసారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య పరీక్షలలో350 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కొడాలి భవాని ప్రారంభించగా ఉప సర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, ఆర్ బి కే చైర్మన్ పేకేటిసీతారామిరెడ్డి,కాజ-2 ఎంపీటీసీ ఎల్లమల్లి కుటుంబరావు, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఏడివిఎల్ ప్రసాద్, వీఆర్వో చిలుకోటి నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పద్దరాయుడుతోట, మందపాలెం, కళాయిగుంట, మట్ల మాలపల్లి తదితర ప్రాంతాల నుంచి విచ్చేసిన రోగులకు సాధారణ పరీక్షలను వైద్యాధికారులు డాక్టర్.జె. ఫణిశంకర్, డాక్టర్ ఏ నిహారిక, డాక్టర్ ఏ సాయికిరణ్, డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి లతోపాటు కంటి వెలుగు పరీక్షలను ఆప్తాలజిస్ట్ జి అభిషేక్ నిర్వహించారు. అలాగే నిడుమోలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏడు సచివాలయాల ఏఎన్ఎంలు, సిహెచ్ ఓలు, ఆశా వర్కర్స్, 104 డీఈవో కైలాకోమలి పాల్గొని వైద్య బృందానికి సహకరించారు.

గూడపాడులో 'బాబుతో నేను'

విశాలాంధ్ర -కూచిపూడి : మానవ రూపంలోని రాక్షసుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్తవర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమంను మొవ్వ మండలం గూడపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కథల్లో చదువుకున్న రాక్షసులకు, ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ మోహనరెడ్డికి ఏమాత్రం తేడా లేదని పేర్కొన్నారు. ప్రజల్ని, ప్రత్యర్థుల్ని వేధించి, హింసించి నాడు రాక్షసులు ఆనందిస్తే, నేడు ఆయనఅంతకు మించిన కరత్వంతో వ్యవహరిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడనివర్ల కుమార్ రాజా మండిపడ్డారు. చంద్రబాబుపై కేసు నమోదు చేయడం తప్ప, ఒక్క కేసులో కూడా రూపాయి చంద్రబాబుకు చేరిందనడానికి ఆధారం చూపలేకపోయారని స్పష్టం గతనాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధిని ప్రశ్నార్థకంగా చేసి, కేవలం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని హింసించడం, తెలుగుదేశం పార్టీ నాయకుల్ని ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా నడుచుకున్నారని, ప్రస్తుతం ప్రస్తుతం ఏమీ లేని కేసులో చంద్రబాబును అరెస్టు చేసి, ఆయన ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన నివేదికలను కూడా దాచిపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుట్రలు చేసే ఆయనకిప్రజలంతా కలిసి కట్టుబట్టలతో రాష్ట్రం నుండి తరిమికొట్టడం తథ్యమని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరంకితులసి దాసు, సీనియర్ నాయకులుతాతినేని పూర్ణచంద్రరావు, మండవ బుజ్జి కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొడాలి కోటేశ్వరరావు, నాయకులుకాసాని అంజనేయులు, ఈడే నాగరాజు, ఈడే జగన్మోహన్ రావు,ఈడే నాగార్జున, ఈడే గిరీష్, లుక్కాశివాజీ, బి. రాఘవులు, పొట్లూరి బ్రహ్మేశ్వరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కొమ్ముకూరి వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి బసవరావు, వెంపటి గోపాలకృష్ణ,మురారి నాగరాజు, కాకాని సుధారాణి, చలసాని దివ్య,జనసేన నాయకురాలు కాకి ఝాన్సీ, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అందరూ సహకరించాలని కోరారు.

ముగిసిన యోగా శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో దసరా సెలవులలో జరిగిన 8రోజుల విశిష్ట యోగ శిక్షణ కార్యక్రమం ముగిసింది. శనివారం ఉదయం లింగవరం ప్రాథమికోన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండలం ఇరువురు మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, బాలాజీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగ సాధన కార్యక్రమం తలపెట్టి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎం.పి.యు.పి. పాఠశాల లింగవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వర రావును అభినందించి, సత్కరించారు. అలాగే యోగ శిక్షణ ఇచ్చిన యోగ గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, డా॥ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు, టీచర్లు జెస్సీ, సుజాత, ఎం.పి.టి.సీ. శంకరరావు, యోగా గురువులు యోగమిత్ర నవోదయ శ్రీనివాసరావు, మను సేవ సంఘం చందన శ్రీనివాసరావు, గూండా వెంకటేశ్వరరావు, యోగ రంగారావు, అరుణ కుమారి, రాధా తదితరులు పాల్గొన్నారు.

దళిత ఉద్యోగుల ఐక్యతే ధ్యేయంగా పనిచేయాలి: దేవపాల్

విశాలాంధ్ర-పెదపారుపూడి : దళిత ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి, మేడ్ లక్ష్యమని, మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ శనివారం అన్నారు. పామర్రు పట్టణంలో డాక్టర్ బాలయోగి గురుకుల పాఠశాల యందు కృష్ణాజిల్లా సమావేశం దొప్పలపూడి ధనరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు దేవపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, అన్ని నియోజకవర్గంలలో మేడ్ కమిటీలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ భాగంలోనె కృష్ణా జిల్లా అధ్యక్షులుగా దొప్పలపూడి ధనరాజు, ప్రధాన కార్యదర్శిగా చాట్ల అజయ్ కుమార్ లను నియమించామని అన్నారు. కృష్ణాజిల్లా ఏడు నియోజకవర్గాలలో కమిటీ వివరాలు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు మురికిపూడి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి చీలి కిరణ్. పెడన అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు బొకినాల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ నాగబాబు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పలపాటి ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి కొల్లూరి కోటి నాగేశ్వరరావు. పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు చాట్ల రామారావు, ప్రధాన కార్యదర్శి దేవరపల్లి ప్రసాద్. పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు గాలంకి జయరాజు, ప్రధాన కార్యదర్శి కొడాలి ప్రసాద్. అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షుడు కొడాలి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి రాచూరి ప్రవీణ్. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు మద్దాల రంగారావు, ప్రధాన కార్యదర్శి కాటూరి సతీష్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు దేవపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సాగునీరు పంట పొలాలకు మాత్రమే..

చెరువులకు వాడితే చర్యలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- వరిసాగు రైతులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని పరిష్కరించేదిశగా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవా లని, సాగునీరు విడుదలైన తరువాత పంటపొలా లకు తప్ప చేపల, రొయ్యల చెరువుకు ఉపయోగించ రాదని అట్టివారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. సాగునీటి ఎద్దడిపై మంత్రి జోగి రమేష్ శనివారం మల్లేశ్వరం నీటిపారుదల శాఖ అతిథి గృహం వద్ద నీటిపారుదల శాఖాధికారులు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని రైతులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సాగునీరు అందక పొలాలు బీడుబారి పోతున్నాయని అధికారుల వద్ద ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు .రైతుల సమస్యపై స్పందించిన మంత్రి నీటిఎద్దడిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బంటుమిల్లి ప్రధాన కాలువకు నాలుగు రోజుల చొప్పున వంతులవారీగా సాగునీటిని విడుదల చేస్తే రైతుల సమస్యలు తీరుతాయని మంత్రి అధికారులకు సుచించారు. విడుదలైన సాగునీటిని పంట పొలాలకు తప్ప చేపల, రొయ్యల చెరువులకు ఉపయోగించవద్దని, అధికారులు ఎప్పటికప్పుడు కాలువలపై పర్యటించి పంటపొలాలకు సాగునీరు అందేవిధంగా చూడాలన్నారు. ఎవరైనా చేపల, రొయ్యల చెరువుకు సాగునీటిని దారిమళ్ళిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు సుచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖాధికారులు, రెండుమండలాల రైతులు పాల్గొన్నారు.

బంద్ నేపథ్యంలో అవనిగడ్డలో ఉద్రిక్తత

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన, టిడిపి నేతలు శనివారం అవనిగడ్డకు బంద్ పిలుపు ఇవ్వడంతో పోలీసులు పెద్దఎత్తున మోహరించి కవాత్ నిర్వహించడంతో వ్యాపారస్థులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిరసన తెలియచేసే సమయంలో జనసైనికులపై వైసిపి నేతలు చేసిన దాడికి నిరసనగా బంద్‌కు జనసేన, టిడిపి నేతలు పిలుపునిచ్చారు. శనివారం వేకువ జామునే పోలీసులు బలగాలు అవనిగడ్డలో మోహరించి పెద్ద ఎత్తున వ్యాపరస్థులకు అండగా ఉంటామంటూ కవాత్ నిర్వహించడంతో ప్రజలు, వ్యాపారస్థులు భయాందోళనకు గురికావడంతో పోలీసులే బంద్‌కు సహకరించినట్లయ్యింది. పోలీసులు కవాత్ నిర్వహించిన అనంతరం మైక్ ద్వారా బంద్‌కు అనుమతి లేదంటూ వ్యాపారస్థులు తమ వ్యాపారాలను కొనసాగించుకోవచ్చు అంటూ ప్రచారం చేయడంతో పోలీసుల ప్రచారాన్ని పక్కనపెట్టి టిడిపి, జనసేన పార్టీలకు సంఘీభావం తెలుపుతూ స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడంతో అవనిగడ్డలో పాక్షికంగా జరిగింది. బంద్ పిలుపునివ్వడం ఆలస్యం కావడంతో హోటల్ యజమానులు అప్పటికే మరుసటి రోజుకు కావలసిన వస్తువులను సిద్ధం చేసుకోవడంతో హోటల్స్, కూరగాయలు, పండ్ల దుకాణాలు, పాల ఉత్పత్తులు, మందుల షాపుల దుకాణాలు మాత్రం తెరుచుకున్నాయి. బంద్‌కు పిలుపునిచ్చిన మండలి జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబును శనివారం తెల్లవారు జామున నాగాయలంక ఎస్.ఐ వచ్చి తీసుకువెళ్ళడం సాయంత్రం 2 గంటల వరకు ఆచూకి తెలపకపోవడంతో జనసైనికులు పోలీసులకు అల్టిమేటమ్ ప్రకటించారు. శనివారం సాయంత్రం కల్లా శేషుబాబు ఎక్కడ ఉన్నాడో తెలియపరచాలని లేకుంటే పార్టీ అధిష్టానానికి తీసుకువెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెపడతామని హెచ్చరికలు జారీ చేశారు.

ఎమ్మెల్యే వైఖరి గర్హనీయం..

-శాంతియుత ఆందోళనలను అణిచివేయాలనుకోవడం సరికాదు

-144 సెక్షన్ వైసీపీ వారికి వర్తించదా..?

-సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-చల్లపల్లి : ముఖ్యమంత్రి అవనిగడ్డ నియోజకవర్గ పర్యటనలో ఇచ్చిన హామీలు ఏడాదైనా అమలు కాలేదని నిరసిస్తూ టిడిపి.. జనసేన సంయుక్తంగా అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట మహా ధర్నాకు పిలుపునిస్తే.. ధర్నాచేస్తున్న వారిని వైసీపీ శ్రేణులు దుర్భాషలాడుతూ వారిపై దాడికి పాల్పడటం తగదనీ.. ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు గర్హనీయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుశ్చర్యలు తగవన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న జనసేన, టిడిపి నాయకులపైకి ఎమ్మెల్యే.. ఆయన స్నేహితుడు.. వైసీపీ నేతలు ఎదురుదాడికి దిగటాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే తన స్థాయిని మరిచి ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. చేతనైతే ప్రతిపక్షాల ఆందోళనకు సమాధానం చెప్పాలనీ.. ముఖ్యమంత్రి హామీలను అమలు చేసి తన సమర్థతను నిరూపించుకోవాలి కానీ ఎమ్మెల్యే స్థాయి వ్యక్తే ప్రతిపక్షాలపైకి దూసుకు రావటం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై పోరాడటం, ప్రభుత్వ తప్పిదాలు ఎత్తిచూపటం ప్రతిపక్షాల హక్కు అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చేసే నిరసనలు కూడా వైసీపీ ప్రభుత్వంలో చేసే పరిస్థితి లేకుండా పోలీసులతో ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుండటం దురదృష్టకరమన్నారు. పోరాటాల పురిటిగడ్డ దివిసీమలో ఈ తరహా సంఘటనలు ప్రభుత్వ వైఖరినీ.. స్థానిక ప్రజాప్రతినిధుల వ్యక్తిత్వాలనూ తెలియచేస్తోందని విమర్శించారు. మహా ధర్నాకు అనుమతి లేదని అవనిగడ్డలో 144 సెక్షన్ అమలులో ఉన్నట్టు ప్రకటించిన పోలీసులు వైసీపీ కార్యాలయానికి అంతమంది వైసిపి నాయకులు.. కార్యకర్తలు చేరితే ఏం చేసారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు..కార్యకర్తలు కర్రలతో ప్రధాన రహదారిపై వీరంగం సృష్టిస్తే పోలీసులు ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు. చట్టం వైసిపి వారికి చుట్టంగా మారకూడదన్నారు.

పాత పింఛన్‌ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- జిపిఎస్ విదానాన్ని రద్దుచేసి పాత ఫెన్షన్ను పునరుద్ధరణ చేయాలంటూ శనివారం ఎం ఆర్ సి బంటుమిల్లి నందు ఎపిటిఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్ర స్థాయి ధర్నా గోడ పత్రిక" ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగ ఎపిటిఫ్ నాయకులు మాట్లడుతూ అక్టోబర్ 29 వ తేదీ విజయవాడలో పాత పెన్షన్ పునరుద్ధరణ, వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపు కోరుతూ రాష్ట్ర స్థాయి ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.తమ న్యాయమైన కోరికలు %ఉూ% రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేయాలి .ముప్పై వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలి.పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి.కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 ముందు నోటిఫికేషన్ - అనంతరం నియామకమైన టీచర్స్, ఉద్యగులకు %ుూరా% వర్తింపజేయాలి అన్నరు అక్టోబర్ 29వ తేదీ విజయవాడ ధర్నాచౌక్ లో రాష్ట్ర స్థాయి ఎపిటిఫ్ ఉపాధ్యాయులందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరించిన వారిలో ,జిల్లా అధ్యక్షులు కొల్లా శేషగిరి , జిల్లా అదనపు కార్యదర్శి తాతా రేణుకా రావు, ,మండల అధ్యక్షులు చిట్టి బొమ్మ సాంబశివరావు , కృత్తివెన్ను మండలం అధ్యక్షులు వేముల వెంకట్ , కె వసంతరావు,కే నారాయణ, కలపాల రమేష్, అర్ డి నాగేశ్వరరావు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

బొల్లపాడులో ఎమ్మెల్యే సారథికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర- ఉయ్యూరు: జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగ మండలంలోని బొల్లపాడులో నిర్వహించిన క్యాంపు లో ఎమ్మెల్యే సారథి కి కంటి వైద్య పరీక్షలు చేశారు. జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలపాలిట వరికి అన్నారు. శిబిరంలో జాయింట్ కలెక్టర్ అపరంజి సింగ్, డిఎంహెచ్ఓ గీతాబాయ్, ఎంపిడిఓ విమాదేవి పాల్గొన్నారు.

భూమి కోసం, భుక్తికోసం పోరాడిన చింతపల్లి

విశాలాంధ్ర-గన్నవరం : భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన యోధుడు కామ్రేడ్ చింతపల్లి పాపారావు అన్నారు. గన్నవరం ప్రాంతంలో అశ్రువులు బాసిన కమ్యూనిస్టులు అమరవీరులకు శనివారం నివాళులర్పించారు. చింతపల్లి పాపారావు వర్ధంతి అక్టోబర్ 21వ తేదీన సంస్మరణ జరపటం అనవాయితీగా జరుగుతుంది. బుద్ధవారం చింతపల్లి పాపారావు స్తూపం వద్ద ఎస్టీయూ రాష్ట మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం, అల్లపురంలో గొంది వెంకటేశ్వరరావు, స్తూపం వద్ద రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరరావు, పామర్తి సుబ్బారావు స్తూపం వద్ద బండారు లక్ష్మయ్య, కొలుసు రాఘవులు స్తూపం వద్ద కె విజయరావు, చంద్రరాజేశ్వరరావు స్తూపం దావాజిగుడెం, గన్నవరం సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కోసరాజు వెంకటేశ్వరరావు, స్థూపంవద్ద ఎం సాంబయ్య, కంభంపాటి వెంకటరత్నం స్థూపంవద్ద వెంగళ్ళ శివయ్య, సుబ్బారావు కంభంపాటి రామబ్రహ్మం స్థూపంవద్ద కుమారుడు కంభంపాటి పాపారావు ఎర్రజెండా ఎగురవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు చాగంటిపాటి వెంకసవెంకరేశ్వరరావు, పడమట నరేష్, టి శివరామ కృష్ణ, చాంగంటిపాటి మురళి కృష్ణ, భవాని ప్రసాద్, వెంగళ్ల రంగారావు, కె బెనర్జీ, ధనబాబు, సీపీఎం నాయకులు జిల్లా నాయకులు నర్సింహారావు, కళ్ళం వెంకటేశ్వరరావు, కార్యదర్శి యం ఆంజనేయులు, యం జయమ్మ, మిరప నాగేశ్వరరావు, తదితరులు నివాళ్ళులు అర్పించారు.

గాయనీ గాయకులు, వాద్య కళాకారులకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : కళలు, సాహిత్యం జగన్మాత స్వరూపంగా భావించి ఆరాధించే ఆ కళలలో నిష్ణాతులైన గాయనీ గాయకులను, వాయిద్య కళాకారులను, సంస్థ నిర్వాహకులను రాగలహరి సంస్థ దసరా శరన్నవరాత్ర ఉత్సవముల సందర్భంగా ఘనంగా సత్కరించింది. కౌతా పూర్ణానందం కళావేదికపై చింతకాయల చిట్టిబాబు, దావులూరి వీరభద్రరావు, సయ్యద్ అలీ, ఆదిరాల జయప్రభు, చరణ్, అయ్యప్పన్, ప్రవీణ్, ఇబ్రాయిల్, వి కామేశ్వరి తదితరులను ఆహుతుల హర్షధ్వానాల మధ్య సత్కరించారు. తదుపరి అదే వేదికపై ప్రసిద్ధ గాయనీమణి వాణి జయరాం పాడిన పాటలతో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. గాయనీ గాయకులుగా స్వాతి, వి కామేశ్వరి, చంద్రశేఖర్, సయ్యద్ అలీ, జయప్రభూ చరణ చరణ్, అయ్యప్పన్ తదితరులు పలు చిత్రాలలో వాణి జయరాం పాడిన పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు.

ఎమ్మెల్యే వంశీకి అభినందనలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ జన్మదినం సందర్భంగా శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు ఎల్జిబెత్ రాణి మాట్లాడుతూ పెదల పాలిట పెన్నిధి ఎమ్మెల్యే వంశీ మోహన్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే వంశీమోహన్ జన్మదిన సందర్భంగా గన్నవరం వైసిపి కార్యాలయంలో కేక్‌కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి తోట వెంకయ్య, పడమట సురేష్, బాలు, మెచినేని బాబు, కొలుసు కిరణ్, సర్పంచులు, చేబ్రోలు లక్ష్మీ మోనిక, గోగులముడి విజయలక్ష్మి, కొలుసు శిరీష, బడుగు బాలమ్మ, నిడమర్తి సౌజన్య, నల్లూరి వెంకటేశ్వరరావు, అరెపల్లి జెజెమ్మ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి : కొక్కిరిగడ్డ

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయితీ వ్యాప్తంగా టిడిపి, జనసేన సంయుక్తంగా శుక్రవారం జనసేన, టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకులు దాడిచేశారని దాడికి నిరసనగా బంద్‌కు పిలుపునివ్వడంతో బంద్ పాటించకుండా వ్యాపారస్థులు యదావిధిగా వాణిజ్య, వస్త్ర దుకాణాలను తెరచి వ్యాపారం చేసుకుంటున్నారని ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు అన్నారు. శనివారం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణలు విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డలో వ్యాపార, వాణిజ్య పలు రంగాల్లోని వ్యాపారస్థులు యాదావిధిగా వ్యాపారాలు చేసుకుంటున్నారని, జనసేన టిడిపి నాయకులు లేని పోని రాద్ధాంతాలు సృష్టించి ప్రశాంతంగా ఉన్న అవనిగడ్డను అల్లకల్లోలంగా మార్చుడానికి ఒక ప్రణాళికను రూపొందించుకోవడంతో అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. టిడిపి, జనసేన వ్యక్తిగత రాజకీయాల కోసం అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలపైన బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే బంద్‌లు, రాస్తారోకోలు, దర్నాలకు పిలుపునివ్వడం సమంజసం కాదని, వ్యాపారస్థులు ఎవరూ కూడా బంద్‌ను పాటించాల్సిన అవసరం లేదని యదావిధిగా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఏడాది ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తారే తప్ప ఇచ్చిన హామీలను ఏ ఒకటీ కూడా టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులా వాగ్దానాలు చేసి గాలికి వదిలేసే వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కాదన్నారు. టిడిపి, జనసేన పార్టీల వారు మా కార్యాలయం ముందు అల్లర్లు సృష్టించి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా చేశారన్నారు. జనసేన వీరమహిళలు ఆడవారు మాట్లాడని మాటలు మాట్లాడుతున్నారని, ఆ విధంగా మాట్లాడుతూ అల్లర్లు చేసి మహిళా సమాజం తల దించుకునే విధంగా భీబత్సం సృష్టించారన్నారు. మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం టిడిపి, జనసేన పార్టీలకు వెన్నతో పెట్టిన విద్య అని ఎం.ఎల్.ఏ సింహాద్రి రమేష్ బాబు ఏ రోజు కూడా మహిళలను ప్రోత్సహిస్తూ గొడవలను సృష్టించరని అన్నారు. ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చడానికి ఎం.ఎల్.ఏ సింహాద్రి రమేష్ బాబు నిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వైయస్ఆర్‌సిపికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బంద్‌లు, రాస్తారోకోలు చేసి సామాన్య ప్రజలను టిడిపి, జనసేన నేతలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తీవ్రంగా మండిపట్టారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

భక్తకోటితో మార్మోగిన ఇంద్రకీలాద్రి

ఏడో రోజు ప్రశాంతంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా శరన్నవరాత్రుల ఏడో రోజు శనివారం ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక చింతన.. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యేందుకు భక్తకోటి చేసిన జయజయ ధ్వానాలతో మార్మోగింది. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత కనక దుర్గమ్మ అమ్మవారిని శనివారం భక్తులతో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అంతరాలయం దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనాలు అందించారు. వినాయక గుడి నుంచి క్యూలైన్లలో భక్తులు బారాలు తీరారు. జై భవానీ అంటూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను ప్రముఖులు అందుకున్నారు. శాసనసభ్యులు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ తదితరులు శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. శనివారం శ్రీ అమ్మవారి దివ్య అలంకారం అయిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో క్యూ లైన్లన్నీ సాఫీగా ముందుకు సాగగా అమ్మవారి దర్శన భాగ్యం లభించింది. సంతృప్తికరంగా అమ్మవారి దర్శనం లభించడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

దసరా ఉత్సవాలు మన ఇంటి పండుగ

ఆ భావనతోనే అధికారులు నిబద్ధతతో పనిచేయాలి : మంత్రి సత్యనారాయణ

ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని సామాన్య భక్తజనం దర్శించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంచి ఏర్పాట్లు చేసింది అనే మంచి మాట వినిపించాలనే లక్ష్యం గౌరవ ముఖ్యమంత్రిది అని.. ఆ మేరకే ఏర్పాట్లు చేసినట్లు, విజయవంతంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఇంద్రకీలాద్రిపై చేసిన ఏర్పాట్లపై భక్తుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే మూడు రోజులు కూడా ఇదేవిధంగా అధికారులు సమన్వయంతో పనిచేసి.. సామాన్య భక్తజనులు ప్రశాంతంగా అమ్మవారి దర్శనం చేసుకునేలా చూడాలని సూచించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ, పోలీస్, నగరపాలక సంస్థ తదితరాల అధికారులు నిబద్ధతతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. నిర్లక్ష్యం అనేది లేకుండా ఇది మన ఇంటి పండుగ అనేలా పని చేయాలని సూచించారు. ఇప్పటివరకు అమ్మవారిని దాదాపు 5.50 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు. సీసీటీవీల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సరిదిద్దుతున్నట్లు తెలిపారు. కొందరు కిందిస్థాయి పోలీసులు నిబంధనలు అతిక్రమిస్తున్నట్లు గుర్తించామని.. వారిని మార్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దసరా రోజు సోమవారం దాదాపు రెండు లక్షల మంది అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని.. ఆ మేరకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సత్యనారాయణ వెల్లడించారు. మంత్రితో పాటు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ ఉన్నారు.

కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానం తరపున అమ్మవారికి సారె సమర్పణ

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైవున్న జగన్మాతకు రాష్ట్రంలోని వివిధ దేవాలయాల నుంచి సారె సమర్పించడం ఒక సాంప్రదాయం. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాలోని కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎ. వెంకటేష్, దేవస్థానం చైర్మన్ ఎ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్లో మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఎటువంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించి తాము అమ్మవారికి సారె సమర్పించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని దేవాలయాలు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

నేడు దుర్గాదేవి దర్శనం



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శరన్నవ రాత్రి ఉత్సవాల్లో అష్టమి తిథి నాడు శ్రీకనకదుర్గమ్మ వారు శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిస్తారు. లోక కంటకుడైన దుర్గమాసురుడు అనే రాక్షసుడిని సింహ రించి దుర్గతులను పోగొట్టి దుర్గగా వెలుగొందింది. లోకకంటకుడైన దుర్గమాసురుడిని వధించి దుర్గాదేవిగా కీలాద్రిపై స్వయంగా శ్రీ అమ్మవారు ఆవిర్భవించింది. 'దుర్గే దుర్గతినాశని' అనే వాక్యం భక్తులకు శుభాలను కలుగుచేస్తోంది. శరన్నవరాత్రులలో దుర్గాదేవిని అర్చించటంతో దుర్గతులను పోగోట్టి సద్గతులను ప్రసాదిస్తుంది. దివ్యరూపిణి ఆయిన శ్రీదుర్గమ్మవారి దర్శనము సకల శ్రేయోదాయకం.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎండిన పంటలను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

విశాలాంధ్ర-విజయవాడ : తీవ్ర వర్షాభావంతో పంట పొలాలన్నీ ఎండిపోయి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తిరువూరు మండలంలోని ఈ ఖరీఫ్‌లో వర్షా బావ పరిస్థితులలో ఎండిపోయిన పంటలను తిరువూరు మండలంలోని మునుగోళ్ల వెంకటేశ్వర నగర్, వావిలాల రాజు గూడెం, ఎర్రమడు, పెద్దవరం గ్రామాలలో ఎండిన పైర్లను పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు వరి, పత్తి, మిరప సాగు చేసినా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని పంటలు ఎండిపోయి తీవ్ర దుర్భర పరిస్థితుల్లో ఉన్న రైతులను ఆదుకొని రైతులకు చేదోడుగా ఉన్నటువంటి వ్యవసాయ కూలీలను కూడా ఈ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు వరి ఎకరానికి రూ.30,000, మిరప పత్తి పంటలకు లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు కూడా వ్యవసాయ పనులు లేక కరువు పరిస్థితుల్లో వలసలు పోతున్న ఈ తరుణంలో ప్రభుత్వం రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు కూలిభత్యం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని వలసలు నివారించడానికి ఉపాధి హామీ పథకాన్ని తక్షణమే కొనసాగించి వారికి తగిన విధంగా ఉపాధి కూలీ చెల్లించాలన్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ నాగుల మేరా మాట్లాడుతూ వర్షాభావంతో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వేలాది ఎకరాల్లో పంటలు వేసిన రైతులు ఆర్థికంగా నష్టపోయారని రైతుల బ్యాంకు రుణాలను రద్దుచేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరువూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్. వనమాలి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పగిడిమల్లి రవి, రైతులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వరరావు, పగటిమల్లి రమేష్, చిలుకూరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి ఆత్మహత్య...!

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు జి.ఆర్.పి పోలీసులు శనివారం తెలిపారు. వారి వివరాలు ప్రకారం కృష్ణా కెనాల్- కృష్ణా బ్రిడ్జి సమీపంలో సుమారు 35 సం.లు వయస్సు గల వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు 5.6 అడుగులు ఎత్తుతో చామన ఛాయరంగు కోల ముఖం కలిగి ఉన్నాడు. బ్లూ కలర్ ఫుల్ హ్యాండ్ షర్టు లోపల ఎరుపు రంగు టీ షర్టు, కాఫీ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలిస్తే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని, 9440627544, 0866-2576006 సంప్రదించాలని కోరారు.

యువతకు ఉత్తేజం శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ : యువకులను ఆకర్షించి వారిని పార్టీ వైపుకు తీసుకొచ్చి వారికి ఉత్తేజాన్ని అందించిన నాయకుడు బర్రె శ్రీనివాసరావు అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. నగర కమ్యూనిస్టు సమితి సీనియర్ నాయకులు బర్రె శ్రీనివాసరావు 15వ వర్ధంతి మొగల్రాజపురంలో 6, 7 డివిజన్‌లలో నిర్వహించారు. బోయపాటి మాధవ గ్రంథాలయం, బాలభాస్కర్‌నగర్‌లలో శనివారం నిర్వహించారు. ముందుగా బాల భాస్కర్ నగర్ వద్ద ఉన్న శ్రీనివాసరావు స్థూపానికి కోటేశ్వరరావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా మొగల్రాజపురంలోని పాత 39వ డివిజన్ పార్టీ విస్తరణకు తన వంతు కృషి చేశారన్నారు, ముఖ్యంగా యువకులు, మహిళలను, ఆటో కార్మికులను సమీకరించటంలో కృషి చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ఈ ప్రాంతం నుండి కార్పొరేటర్లుగా జల్లి విల్సన్, ఇజ్జాడ అప్పలనాయుడు, ఈ ప్రాంతం నుండి మేయర్‌గా ప్రాతినిత్యం వహించిన వారి గెలుపునకు తన ధనవంతు కృషి చేశారు. వృత్తి రీత్యా విశాలాంధ్ర ఉద్యోగి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అప్పురుబోతు రాము అధ్యక్షతన జరిగిన సంతాప సభలో నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మీ మాట్లాడుతూ కొండ ప్రాంతాలలో ప్రజల మౌలిక సదుపాయాల కోసం శ్రీనివాస రావు కృషి చేశారని, ఏదైనా సమస్య ఉంటే ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించేంత వరకు పోరాడేవారని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడో డివిజన్ పార్టీ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు, సహాయ కార్యదర్శులు పందిరి నూకరాజు, ఎస్. వీరాంజనేయరాజు,నాజాని పాపి నాయుడు, 24వ డివిజన్ సహాయ కార్యదర్శి జి.వెంకట్రావు, మహిళా సమైఖ్య నాయకులు బర్రె. సత్యవతి, బి.శాంతమ్మ, ఎఐవైఎఫ్ నాయకులు కాళ్ళ శ్రీనివాసరావు, బర్రె రాజా, ఏఐవైఎఫ్ అధ్యక్షులు దిబ్బిడి శివ, సీపీఐ నాయకులు కాళ్ల అప్పలరాజు, కె.రమణ, కె.కాంతమ్మ, పూసర్ల శ్రీనివాసరావు, కొల్లి రమణ, ధనికొండ వెంకటరెడ్డి, గోపె నాగేశ్వరరావు, సీరా సూర్యనారాయణ, దారం నారాయణ, జనసేన నాయకులు సాదిరెడ్డి శ్రీనివాసరావు, రాయవరపు ప్రకాష్ ఎం.సరస్వతి, వలపర్ల ప్రసాదరావు, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానికులకు స్వీట్ హాట్, మజ్జిగ పంపిణీ చేశారు.

అభ్యుదయ చిత్రాలకు కేరాఫ్ టి.కృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ సమసమాజ నిర్మాణం కోసం అభ్యుదయ చిత్రాలను రూపొందించిన సినీ దర్శకులు టి. కృష్ణ ఆ చిత్రాలకు కేరాఫ్‌గా అడ్రస్‌గా ప్రజల హృద యాల్లో నిలిచిపోయారని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. విప్లవ సినిమాల దర్శకులు టి.కృష్ణ 37వ వర్ధంతిని టి.కృష్ణ సాంస్కృతిక కళాపీఠం, మహానటి సావిత్రి సాహిత్య, సాంస్కృతిక కళాపీఠం, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక హనుమంత రాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తొట్టెంపూడి కృష్ణ అలియాస్ టి.కృష్ణ తీసిన నేటి భారతం, రేపటి పౌరులు, వందేమాతరం, అర్ధరాత్రి స్వాతంత్రం వంటి చిత్రాలు ప్రజలను చైతన్యం పరిచాయని చెప్పారు. ఆనాటి సమాజంలో పెత్తందారుల ఆరాచకాలను తనదైన శైలిలో చిత్రాలకు రూపకల్పన చేశారని కొనియాడారు. ముందుగా టి.కృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి నక్కవీరభద్రరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్‌కే. నజీర్, ఆంధ్రప్రదేశ్ టి.గోపీచంద్ ఫాన్స్ అధ్యక్షులు మారపాక రాంబాబు, చింతకాయల చిట్టిబాబు, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ప్రభల శ్రీనివాస్, శ్రీనివాస్, కొప్పరపు బలరామకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం టి.కృష్ణ దర్శకత్వంలో వచ్చిన చిత్ర గీతాల్లో సాగిన సంగీత విభావరి ప్రేక్షకులను ఉత్తేజపరిచింది.

బావిలో మృతదేహం!

విశాలాంధ్ర-వీరులపాడు: మండలము జయంతి గ్రామంలో శనివారం మంచి నీటి బావిలో శవం తేలియాడుతూ కనిపించడం తో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి అదే గ్రామానికి చెందిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డిగా గుర్తించారు. మరణాన్ని గల కారణం తెలుగు రాలేదు.

పోలీస్ అధికారులపై కోర్టుధిక్కరణ కేసు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్ట్ ఎం సైదేశ్వరావుపై పెట్టిన కేసులో అక్రమ అరెస్టుపై చిల్లకల్లు సబ్ ఇన్‌స్పెక్టర్, జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసును ఎమ్ సైదేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఆశ్రయింయాకె, సివిల్ కేసును క్రిమినల్ కేసుగా మార్చి, 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయాలనే ఉద్దేశంతో కేసుకు సంబంధం లేని సెక్షన్లను ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేసినందున ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసును అందుకు బాధ్యులైన జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్. చిల్లకల్లు సబ్ ఇన్‌స్పెక్టర్లపై తగు చర్యలు కోరుతూ కేసు నమోదు చేశారు.

తండ్రి, కూతుళ్లకు ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని గనిఆత్కూరు గ్రామానికి చెందిన తండ్రి, కూతుళ్ళు చలమల రామచంద్రరావు, చలమల జననిలు హైదరాబాద్‌లో రైలు ఎక్కుతూ కాలు జారి ప్రమాదవశాత్తు మృతిచెంద గా శనివారం వారి పార్థివ దేహాలను సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రైలు ప్రమాదంలో తండ్రీకూతురు మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. రామచంద్రరావు కుటుంబంతో బాసరకు బయలుదేరారు తల్లి పెద్ద కూతురు ఒక బోగీలో, తండ్రి, చిన్న కూతురు మరో బోగీలో ఎక్కారు. నిజామాబాద్ లో అందరూ ఒకే బోగీలో మారేందుకు రైలు దిగారు.చిన్న కూతురు జననిని రైలు ఎక్కిస్తుండగా రైలు ముందుకు కదలడంలో పట్టుతప్పి రైలు కిందపడిపోయింది రైలు, పట్టాల మధ్య ఇరుక్కొని తండ్రి, చిన్న కూతురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు గ్రంథాలయంలో శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెనుగొలను శాఖా గ్రంథాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా ఏడోవ రోజు కార్యక్రమాలు ఉదయం 8 గంటలకు గ్రంథాలయ నిర్వాహకు రాలు జే. శ్రీలత విద్యార్థులకు కథలు చదివి వినిపించి, అనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే కథలు చదివించారు. సీనియర్ స్టూడెంట్ మధురిమ విద్యార్థులకు దసరా సందర్భంగా బతుకమ్మ పేర్చటం, మరియు కోలాటం నేర్పించటం జరిగినది.తదుపరి సాయి బాబా కమిటీ వారు ప్యాడ్స్ , గ్రంథాలయ నిర్వాహకురాలు పౌచస్ బహూకరించారు. తదుపరి ప్రవేట్ ఉపాధ్యాయులు టీ.నాగరాజుమరియు కే. మణీ సమక్షంలో గ్రంథాలయంలో ప్రతిరోజూ నిర్వహించిన డ్రాయింగ్ ,జీ.కే .క్విజ్, మరియు ఖో ఖో గేమ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డివిజనల్ డవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పిచ్చిరెడ్డికి పదోన్నతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న వై .పిచ్చిరెడ్డికి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా పదోన్నతి లభించింది. పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన ఈ బాధ్యతలు నిర్వహిస్తారు. 2019 నుంచి ఆయన ఇక్కడ ఎంపీడీఓగా పని చేస్తున్నారు.

మంచి పుస్తకాలు చదవండి- జ్ఞానాన్ని పొందండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మంచి పుస్తకాలు చదవండి- జ్ఞానాన్ని పొందండి అని సమాజ భాగస్వామ్యం కోసం మరో గ్రంథాలయ ఉద్యమం ద్వారా మనమేం చేయాలని అనే విషయంపై చైతన్యం తీసుకురావటానికి ఒంగోలు నుండి విజయవాడ వరకు పాదయాత్ర చేపట్టినట్లు మంచికంటి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో గ్రంథాలయ ఉద్యమ లక్ష్యం సమాజానికి చదువు యొక్క అవసరాన్ని గుర్తింప చేయడం,దీనికి సాధనం పుస్తకం, ప్రజలకు పుస్తకాన్ని అందించే కేంద్రం,జాతీయ గ్రంథాలయ ఉద్యమమే మరో గ్రంథాలయ ఉద్యమానికి ప్రేరణ అన్నారు.75 సంవత్సరాలు తర్వాత రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ బాటలో అందరికీ చదువు ఎందుకు అందడం లేదనే ఆవేదన చెందిన మిత్రులందరిమీ దీనిని ఒక ఉద్యమంగా చేపట్టాలని భావించాము. నిమ్న జాతుల ఆశాజ్యోతి అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆదర్శంగా అయ్యంకి వెంకటరామయ్య కొమర్రాజు లక్ష్మణరావు గాడిచర్ల హరిసర్వోత్తమరావు బాటలో గత మే నెలలో మోటార్ సైకిల్ యాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సందర్శించి భావ సారూప్యత కలిగిన మిత్రులందరినీ కలవడం జరిగిందన్నారు. సంచార గ్రంథాలయాలు నిర్వహించాలి. పల్లెల్లో సాయంత్రం రీడింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ హాస్టల్స్ మెరుగుపరుచుకోవాలి,తెలుగు యూనివర్సిటీని సాధించుకోవాలి వంటి అనేక డిమాండ్లతో ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆశయాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నేటి యువతలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు,అదర్శాలు,అవేశం ఉండాలని అప్పుడే దేశంలో అంటే భక్తి భావం ధైర్య సాహసాలు కలుగుతాయని ఆల్ ఇండియా జై హింద్ పార్టీ ఫౌండర్ అధ్యక్షులు ఎన్.దశరథరామిరెడ్డి తెలిపారు.ఆజాద్ హింద్ ప్రవాస ప్రభుత్వ 80వ వ్యవస్థాపక దినోత్సవం సభ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆల్ ఇండియా జైహింద్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ 1943లో సింగపూర్‌లో ఆజాద్ హింద్ పౌజి సైన్యంతో 50 వేల మందితో ఆనాడు అక్టోబర్ 21వ తేదీన స్వతంత్ర భారత ప్రవాస ప్రభుత్వాన్ని స్థాపించారు. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో బ్రిటిష్ వారిని ఓడించి జపాన్ స్వాధీనం చేసుకున్న సింగపూర్,మలేషియా దేశాలను నేతాజీ ప్రభుత్వం పరిధిలోకి తెచ్చారన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పణిరాజ్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసినట్లుగా ఆజాద్ హింద్ స్ఫూర్తితో నేడు విభజన హామీలను సాధించుకోవడం కోసం రాష్ట్రంలో కూడా అటువంటిది యువతతో ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడితేనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోబేతు రామ్మోహనరావు, ఎస్.కె. ఖాదర్ భాషా,వడ్డాది లక్ష్మణరావు,సూరిబాబు,సుర్యాకుమారి,కందుల పరమేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం అవకాశమిస్తే, సేవలందించేందుకు సిద్ధం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గతంలో తిరువూరు శాసనసభ్యురాలిగా ప్రజలకు సేవలందించిన తాను వైసీపీ అధిష్టానం అవకాశమిస్తే మరోమారు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి అన్నారు. విస్సన్నపేటలో పలువురు స్థానికులతో కలసి స్థానిక కేపీఆర్ కల్యాణమండపంలో శనివారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో నేరుగా కలిగిన సంబంధాల కారణంగా తనను ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజలు అభిమానిస్తున్నారని, కుటుంబ పరిస్థితుల కారణంగా తొలినాళ్లలో రాజకీయాలకు కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్న తాను గత మూడు సంవత్సరాలుగా వైసీపీలో చేరి కొనసాగుతున్నానన్నారు. తిరువూరు నియోజకవర్గంలో తనకు మరోమారు అవకాశం ఇచ్చే విషయమై పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉందని, పార్టీ నిర్ణయానుసారం తాను పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రానున్న కాలంలో తనకు తన అభిమానులంతా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కంచర్ల ముత్యప్రసాద్, మాజీ సర్పంచి కుక్కడపు ప్రసాదరావు, రెడ్డి నటరాజు, ఎల్‌వి.వెంకట్రావు, పెండెం శ్రీనివాసమల్లయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పెండెం నాగేశ్వరరావు, గొర్రె సంతోష్, గుడ్డల రాంబాబు, జూలూరు రాంబాబు, తుడుం ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతోషిమాతదేవిగా.. శ్రీ మహాలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల ఏడవరోజైన శనివారం శ్రీ సంతోషిమాత దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని గవర్నర్ కార్యాలయ జాయింట్ సెక్రెటరీ సూర్య ప్రకాష్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం పాలకవర్గం స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. అలాగే నగరాల సామాజిక వర్గ ప్రముఖులు, నగరాల ఆశాజ్యోతి బాయన వెంకట్రావు, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ సముచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు,కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు ,కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు , భోగవల్లి శ్రీధర్ ,పోతిన వెంకట ధర్మారావు, బంక హనుమంతరావు , బెవర సాయి సుధాకర్, పణుకు రమ, పిళ్ళా విజయ్ కుమార్, తమ్మిన సూర్యకుమారి, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NAKKANBOYINA SIVA PRASAD** (OLD NAME), **S/o. N.NANCHARAIAH,** R/o. PLOT NO. 46, LIC Colony, One Centre, Gollapudi, Vijayawada Rural-521225, NTR District, Andhra Pradesh. I Changed my name to **NAKKANABOYINA SIVA PRASAD.** Henceforth, I will be Known as **NAKKANABOYINA SIVA PRASAD.**

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-10-2023 బుధవారం ఉ॥ 11 గం॥లకు రామవరప్పాడు బ్రాంచి నందు 225.00 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనేవ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు,
అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ-10.
సెల్: 88851 22377

కోర్టు ప్రకటన

In the Court of the V Addl. Junior Civil judge at Vijayawada
O.S No: 1851/2019
Between:-
Orusu Padma .... Plaintiff
And
Orsu NarasimhaRao (Since died) and others .... Defendants
R5: Orsu SundaraRao,
S/o late NarasimhaRao,
Lotus Apartments, Ayodhanagar,
Vijayawada-3 ...5th Defendant

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది కి దావా సమన్లు లను అందజేయు నిమిత్తం ది.30-10-2023వ తేదికి వాయిదా అయివున్నది. జనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోగలరు . లేనియెడల పరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 30-10-2023
ఇట్లు:-
కె.వి.వి. పరమేశ్వరరావు,
బి. హేమ, వాది తరుపు న్యాయవాదులు,
యన్.ఆర్.పి రోడ్డు, గాంధీనగర్,
విజయవాడ-3, ఫోన్:9849599248

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమెజాన్ ఇండియా తమ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023లో 48 గంటల్లో అత్యధిక ఆర్డర్‌లు, లావాదేవీలు, కస్టమర్‌ల సందర్శనలతో అతిపెద్ద ప్రారంభోత్సవాన్ని నమోదు చేసుకుంది. 9.5 కోట్ల కస్టమర్ సందర్శనలతో, అమెజాన్ ప్రైమ్ సభ్యులు ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ యొక్క మొదటి 24 గంటల్లో సగటు రోజువారీ కొనుగోలు కంటే 18 రెట్లు ఎక్కువ షాపింగ్ చేసారు. విక్రేత భాగస్వాములకు పండుగ సీజన్‌కు ఇది అత్యుత్తమ ప్రారంభంగా నిలిచింది. తొలి 48 గంటల్లోనే 35 శాతం కంటే ఎక్కువ చిన్న, మధ్యతరహా వ్యాపారాలు అమ్మకాలను సాధించగలిగారు. దాదాపు 80 శాతం మందికి పైగా కస్టమర్‌లు నాన్-మెట్రోల నుండి వచ్చారు. ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ యొక్క మొదటి గంటలో సెకనుకు 75కి పైగా స్మార్ట్‌ఫోన్‌లు విక్రయించబడ్డాయి. కస్టమర్‌లు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఫ్యాషన్, బ్యూటీ, గృహాలంకరణ, ఉపకరణాలు, ఫర్నిచర్, కిరాణా వంటి వర్గాలలో ఐదు వేల కంటే ఎక్కువ కొత్త ఆవిష్కరణలకు యాక్సెస్ పొందారని అమెజాన్ ఇండియా కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ కిషోర్ తోట అన్నారు.

ప్రజాస్వామ్య రక్షణలో పోలీస్ పాత్ర కీలకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం మండల అధ్యక్షుడు శెనగశెట్టి హరిబాబు అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం 198 సచివాలయంలో బీఆర్ఏపీఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీస్ ప్రజల కోసమే ఉన్నామని భరోసా ఇస్తున్నారన్నారు. కుటుంబాలను విడిచి పెట్టి ప్రజా సేవకు అంకితమైన పోలీసులకు కృతజ్ఞతతో ఉండాలన్నారు. తొలుత విశ్రాంత ఎస్పీ యం.చెన్నా రెడ్డి, సచివాలయం మహిళా ప్రొటెక్షన్ సిబ్బంది రజినీ, రూపా, ఉమా మహేశ్వరి, ఉదయ లక్ష్మీ లను ఘనంగా సత్కరించారు, అనంతరం అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడు కొండలు, కార్యదర్శి కొండాయ గుంట రాము, కోశాధికారి వాకర్ దక్షిణ బ్రహ్మ దేశం వసంత కుమార్, గుర్రం నాగేశ్వర రావు, పోతుల విల్సన్ రాజు, అమని శ్రీధర్, కొండపల్లి తిరుపతి రావు, సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి పెరికె ఆనంద్, యల్. బాబు రావు, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలబార్‌లో ఆర్టిస్ట్రీ జ్యుయలరీ షో

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ని శనివారం డాక్టర్ మాధురి డాక్టర్ ఉషా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ హెడ్ నిఖిల్ చంద్రన్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శనలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యంతో అంతులేని సౌందర్యాలను కూడినవని, నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకత నిదర్శనంగా నిలుస్తాయన్నారు.

వివాహం, పార్టీ సంబరాల కోసం, "విరా" అనట్ వక్షాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రిష్యా" జాతిరత్నాభరణాల సమాహారం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఈ ప్రదర్శనలో వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చామన్నారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడలో అక్టోబర్ 29 వరకు, 2023 నిర్వహించబడుతుందని, .22 కేరెట్ల పాత బంగారం మార్పిడి పై 0 శాతం తగ్గింపును పొందవచ్చునన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ 39 మంది విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమృత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అనంతపురం కు చెందిన కేవిఎం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలియ చేశారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బి టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో 39 మందిని కంపెనీ తరఫున ట్రైనీ గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ గా ఎంపిక చేసి 2.46 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ 2023 -24 బ్యాచ్ విద్యార్థులలో 147 మంది ఇప్పటికే ఉద్యోగాలు సాధించటం తో పాటు 12 లక్షల అధిక ప్యాకేజ్ తో సత్తా చాటారని తెలియ చేసారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ %c% కరస్పాండెంట్ శ్రీ కె . రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ , అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి ,అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీదేవి , ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి. రామారావు మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

కడప పది రూపాయల వైద్యురాలు నూరీపరీ

విశాలాంధ్ర-చల్లపల్లి: పుట్టిన గ్రామంలో ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో చల్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కడప నుంచి వచ్చిన ప్రముఖ పది రూపాయల వైద్యురాలు డాక్టర్ నూరీ పరీ అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీ ఎంపీపీ స్కూలులో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో జేసీఐ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మోపిదేవి ఎస్ఐ సీహెచ్ వద్మ ప్రారంభించారు. నూరీ పరీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా నూరీపరీ మాట్లాడుతూ పుట్టిన గ్రామంలో పేదలకు వైద్య సేవలు అందించాలనే ఆకాంక్ష నెరవేరిందన్నారు. తన అమ్మమ్మ గ్రామమైన చల్లపల్లిలో నాలుగో తరగతి వరకు, విజయవాడలో హైస్కూల్ విద్య, కళాశాల విద్య అభ్యసించినట్లు తెలిపారు. కడపలో వైద్య విద్య అభ్యసించి అక్కడే ప్రాక్టీస్ ప్రారంభించి, పేదలకు తక్కువ రేటుకు వైద్యం అందించాలనే ఆలోచనతో పది రూపాయల ఫీజుతో అనుచిత ప్రయత్నం ప్రారంభించిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ఆరోగ్య నియమాలు వివరించారు.

విస్తృత సేవలు అందిస్తున్నాం

జేసీఐ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సేవలు అందిస్తున్నట్లు జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్ నేషనల్ (జేసీఐ) ఎలెక్టెడ్ రాష్ట్ర చైర్మన్ కృష్ణభాస్కర్ అన్నారు.

మరిన్ని సేవలు అందించాలి

సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి మాట్లాడుతూ గ్రామ ప్రముఖులు సజ్జా చలపతిరావు సంపూర్ణ సహకారంతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చల్లపల్లి ఆడ పడుచు డాక్టర్ నూరీ పరీచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. నూరీ పరీ తాను పుట్టిన ఈ ప్రాంతానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు.

నూరీ పరీ సేవలు అభినందనీయం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం కైతేపల్లి దాస్ మాట్లాడుతూ నిరుపేదలకు తన అనుభవంతో రూ.పది ఫీజుతో వైద్యం చేస్తున్న డాక్టర్ నూరీ పరీ తన వస్సలలానికి కూడా సేవలు చేసేందుకు ముందుకు రావటం అభినందనీయం అన్నారు.

పున్నంరాజు సత్కారం:

సన్ ఫ్లవర్ విద్యాసంస్థల విద్యను అభ్యసించి వైద్య వృత్తిలో ప్రవేశించి తెలుగు రాష్ట్రాల్లో ఖ్యాతి పొందిన డాక్టర్ నూరీ పరీ తమ విద్యార్థి కావటం గర్వకారణం అని సన్ ఫ్లవర్ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ ఎండీపీఎస్‌ఆర్ పున్నంరాజు అన్నారు. డాక్టర్ నూరీ పరీ చల్లపల్లి వచ్చిన సందర్భంగా పున్నంరాజు వైద్య శిబిరానికి వచ్చి ఆమెను ఘనంగా సత్కరించారు. నూరీ పరీతో పాటు ఆమె చెల్లి, తమ్ముడు కూడా డాక్టర్లు కావటం గర్వకారణం అన్నారు. డాక్టర్ నూరీపరీకి చల్లపల్లి మండల ప్రముఖులు, టీడీపీ సీనియర్ నాయకులు సజ్జా చలపతి రావు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మండల వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ నజీర్, రావి చిట్టి సత్కరించారు. డాక్టర్ భూషణ్ ఖాన్, ఎంపి రెహమాన్, ఎంఏ మాజిద్, పంచాయితీ ఈవో మాధవేంద్రరావు, పంచాయితీ సిబ్బంది, వార్డు సభ్యులు పర్యవేక్షించారు. శిబిరంలో దాదాపు 240 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.

న్యాయానికి సంకెళ్లు కోగంటి

విశాలాంధ్ర-కంచికచర్ల : టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సౌజన్యతో కంచికచర్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ నందు ,మీతోనే మేము,అనే కరపత్రల ప్రతి ఇంటింటికి తిరిగి కోగంటి దేశం శ్రేణులతో కలిసిపంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ ఒక్క రుజువు కూడా చూ చూపకుండానే చంద్రబాబు అక్రమ నిర్బంధం అధికార దుర్వినియోగం కాదా, భవిష్యత్ గ్యారెంటీ సభలను లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం కుట్ర కాదా అని కోగంటి ప్రశ్నించారు. న్యాయానికి సంకెళ్లు వేయడం ఏమిటి ఈ అన్యాయం అన్నారు. చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని కోగంటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరుకులపాడు సర్పంచ్ నియోజకవర్గ తెలుగుమహిళ కార్యదర్శి మన్నె సాత్విక, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుత్త ఓంకార్, తాడపనేని లక్ష్మణరావు,మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము, బుడ్డి సూర్య ప్రకాష్, బర్రె వాసు, శంకర్రావు, కాలంగి ప్రసాదు, వేల్పుల శివ, వెలగా రామకృష్ణ, గూడపల్లి గణేష్, నంబూరు దుర్గారావు, షేక్ జానీ, బాణావతి సుధాకర్, శేషం వెంకటేశ్వరరావు, పవన్ బాజికాన్, కేబుల్ ప్రసాద్, గుత్త రమేష్, తోట మల్లి తదితర దేశం కార్యకర్తల కార్యక్రమం పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - మోపిదేవి : పాడి పరిశ్రమ అభివృద్ధి చేస్తే కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి పెరుగుతుందని రావివారిపాలెం పాలకేంద్రం అధ్యక్షుడు రావి లక్ష్మణరావు పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి గాను పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం శనివారం సంఘ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ రావు మాట్లాడుతూ పాడి, పంట రెండు కళ్ళ వంటివి అని పంటతో పాటు పాడిని కూడా అభివృద్ధి చేసే విధంగా రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని పేర్కొన్నారు. పాలకేంద్రం లో పాలు పోసే 150 మంది రైతులకు రూ. లక్ష 17 వేల 350 రూపాయలను బోనస్ గా అందించారు . దీంతో పాటు సంఘానికి ఎక్కువ పాలు పోసిన రైతులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రావి లక్ష్మణరావు రూ. 7090/ ద్వితీయ బహుమతి బూసి బాబురావు రూ.5762/ తృతీయ బహుమతి రావి శ్రీధర్ రూ. 5375/ అందించారు. సంఘంలోని 150 మంది రైతులకు ప్రోత్సాహక బహుమతులుగా దాణా బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోర్ల వరప్రసాద్, రావి ప్రభు ప్రసాద్, సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తాడేపల్లిలో ఏర్పాటు చేసిన సంకల్ప ఉచిత ఆరోగ్య కేంద్రం సందర్శన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఉదయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో పేషెంట్లకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లా డుతూ నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు సుమారు 150 మంది పేషెంట్లు సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, డాక్టర్ సురేష్, సిబ్బంది భాగ్యశ్రీ, గాయత్రి, షరీఫ్, బాలకుమారి, సురేష్ పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటకల దుర్గాంశ నేయులు, వెంకట మౌనికల కుమార్తె మంజుశ్రీ మొదటి పుట్టినరోజు సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఉన్న కార్మెల్ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదానం శనివారం జరిగింది. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆశ్రమంలో మంచినీటి వసతి లేమిని గుర్తించి దానిని ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మరుగునీటి సరఫరా మరమ్మత్తు నిమిత్తం మానవత చేస్తున్నట్లు కార్యక్రమాన్ని పైరవీణం బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు టీవీ సాయిరాం, లక్ష్మీ సామ్రాజ్యం, శివాజీ, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్సై

విశాలాంధ్ర-ఫిరంగిపురం : పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్సై చల్లా కిషోర్ అన్నారు. శనివారం పోలీసుస్టేషన్‌లో పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను మరువరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైటర్ దేవదాసు, ఏఎస్సైలు శ్రీనివాసరావు, మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, రాజేష్, భాను, మురళీకృష్ణ, వేణు, గంగరాజు, మల్లేశ్వరి, హోంగార్డులు రవికుమార్, సుభాని, దానియేలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులను అపవిత్రం చేస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-పొన్నూరు : పవిత్రస్థలైన మసీదు వద్ద ప్రార్థనలు అవరించే మసీదుల్లో వైసీపీ నాయ కులు రాజకీయ ప్రసంగాలతో పాటు కార్యకలాపాలను సాగించటం పై పొన్నూరు నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి, న్యాయవాది షేక్ బాజి సాహెబ్ ఖండించారు. శనివారం పట్టణంలోని మైనార్టీ సెల్ శ్రేణులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇటీవల వైసీపీ శ్రేణులు పొన్నూరు, నంబూరు మసీదుల్లో చేసిన ప్రసంగాలే దీనికి నిదర్శనమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్ ఖాన్, శిలార్ భాషా, జాని బేగ్, లాజిన్, కరీముల్లా బాజీ, మజీద, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మంచిగా మెలగండి

విశాలాంధ్ర, తెనాలి : సబ్ జైలులో ఉన్న ఖైదీల మంచి ప్రవర్తనతో మసలాలని జూని యర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ అన్నారు. కొత్తపేటలోని సబ్‌జైలును సందర్శించి ఖైదీలకు అందుతున్న వసతులు, వారి ఆరోగ్యం గురించి అరా తీసి తన సంతృప్తిని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా ఎవరికైనా న్యాయవాది కావాలంటే న్యాయం కోసం మండల్ లీగల్ సర్వీసెస్ నుండి ఉచిత న్యాయసాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది అప్పల కిషోర్, మండల లీగల్ సర్వీస్ నుండి మెహబూబ్ సరవ తదితరులు పాల్గొన్నారు.

బెంతో ఒరియాలకు అన్ని హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజ్యాంగ బద్దంగా బెంతో ఒరియాలకు కల్పించబడిన అన్ని హక్కులను కల్పించాలని ఆదివాసి జాతి బెంతో ఒరియా సమాజ్ అధ్యక్షుడు దేవర బీసాయి ఒక ప్రకటనలో కోరారు. గిరిజనులకు ఏ రాయితీలు అయితే కల్పిస్తున్నారో అవి ఆదిమ జాతి బెంతు ఒరియా సమాజ్ కులాలు వారికి కల్పించాలని అన్నారు. ఇచ్ఛాపురంలో ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ స్థాపించాలని అన్నారు.

అవినీతి నిరూపించలేని సీఎం : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాజకీయ కుట్రలో భాగంగా టీడీపీ అధినేత చంద్ర బాబును అరెస్ట్ చేసి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆనంద్ కో పైశాచిక ఆనందం పొందుతున్నారని, చంద్రబాబును అరెస్టు చేసి 43 రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికి 10పైసా అవినీతి జరిగినట్లు నిరూపించ చలేక పోయారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెల మూడి రవీంద్ర విమర్శించారు. శనివారం 20వ డివిజన్ లోని నల్లచెరువులో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ, బాబుతో నేను కార్యక్రమం నిర్వహిం చారు. కోవెలమూడి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌తో వైసీపీకి కాలం చెల్లిందని వ్యాఖ్యానించారు. ఒక విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబుకు మంచి గుర్తింపు ఉందని ఓర్వలేకే ఆయన పేరు ప్రతిష్టలకు భంగం కల్పించాలనే ఏకైక లక్ష్యంతో అరెస్టుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో ఈరంటి వర ప్రసాద్, తన్నీరు కృష్ణ, మొహమ్మద్ రఫీ, జాఫర్, రబ్బానీ, ఇమ్రాన్, రహీమ్, కరిమునిస్సా, రాజ్యలక్ష్మి, పులుగుపాటి అంజనేయులు, గాలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మెహబూబ్ షంషేర్ ఖాన్ స్విమ్మింగ్ పూల్ ట్రైల్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న నగరపాలక సంస్థ స్థలంలో నేడు ప్రజలందరికీ ఉప యోగపడే విధంగా ఈ మెహ బూబ్ షంషేర్ ఖాన్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణం జరిగిందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. స్త్రీ, పురుషులకు నిర్ణీత సమయాల్లో శిక్షకుల పర్యవేక్షణలో ఈ స్విమ్మింగ్ పూల్ అందుబాటులో ఉంటుందని, ఈ నెలాఖరు వరకు ఉచితంగా ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే నగర ప్రజలకు వారి ఆరోగ్యం కోసం ఎకో పార్క్ వాకింగ్ ట్రాకింగ్ అందుబాటులో ఉన్నాయని, చిన్నారుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇక నుంచి ఈత వేసేందుకు విజయవాడ వరకు ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, అతి తక్కువ రుసుముతో అందుబాటులో ఉంచనున్నామని తెలిపారు. స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్, పవర్ బిల్డింగ్‌లతో పాటు మరికొన్ని క్రీడలకు సంబంధించిన నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపారు. పూర్తిస్థాయిలో మంగళగిరి నగరానికి ఈ ప్రాంతం ఒక స్పోర్ట్స్ హబ్‌గా మారబోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి పాల్గొన్నారు.

నేడు 'లీల కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేట శివాలయం ఎదురు సందులో ఆదివారం ఉదయం రావుచెండ్ర హాస్పిటల్స్ వారి సౌజన్యంతో సువిశాలమైన ప్రాంగణంలో...అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 'లీల కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రారంభం కానున్నట్లు ప్రముఖ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ వేమూరి నాగ శంకర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ గ్రంధి అరవింద్, ఏపీ న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రపంచ ఖ్యాతి చెందిన స్ట్రోక్ ట్రీట్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పి. విజయ, మాజీమంత్రి, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల అరుణ, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు వేల్చెరువు సుబ్రహ్మణ్య శర్మ, మిస్సైల్ స్పెషలిస్ట్ రేడియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా డాక్టర్ నాగవర ప్రసాద్, ప్రముఖ సీనియర్ జడ్జి పి.ఆదినారాయణ, గుంటూరు ప్రభుత్వ సమగ్ర హాస్పిటల్(జీజీహెచ్)సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ తదితరులు రానున్నట్లు డాక్టర్ నాగ శంకర్ తెలిపారు. మెదడు, గుండె సంబంధిత వైద్య సేవలు మా ప్రత్యేకత అని, పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే మా ప్రధమ కర్తవ్యమని అన్నారు.

శివాలయం ఫ్లోరింగ్‌కు రూ.5 లక్షల విరాళం

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న చింతామణి ఫ్లోరింగ్ నిర్మాణానికి శనివారం స్థానిక వైఎస్ఆర్ సీ ఫుడ్స్ రూ.5 లక్షల విరాళం అందజేసింది. దేవాలయంలో సీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సింగంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ మన్నవ సందీప్ రూ.5 లక్షల విరాళాన్ని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నేరెళ్ళ లక్ష్మీ రాధికకు అందజేశారు. అనంతరం చైర్మన్ లక్ష్మీ రాధిక మాట్లాడుతూ దేవాలయంలో జరిగే చింతామణి ఫ్లోరింగ్‌కు రూ.5 లక్షల విరాళం ఇచ్చిన సీ ఫుడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానంలో సుమారు రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో చింతామణి ఫ్లోరింగ్ పనులతో పాటు గాలిగోపురం, స్వామి వారి అంతరాలయం, ముఖ మండపం, విజయ గణపతి ఉపాలయం తదితర అభి వృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దాతల ముందుకు వచ్చి దేవాలయం అభివృద్ధిలో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి వెంకట బాబూరావు, అర్చకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 14వ సచివాలయ పరిధిలోని కేఎల్ రావు కాలనీ, సీతానగరం ప్రాంతానికి సంబంధించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు పాల్గొని ముందుగా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్‌వాడీ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం గర్భిణీ మహిళలకు అంగన్‌వాడీ కిట్లు అందజేశారు. అలాగే వైద్యం నిమిత్తం వచ్చిన రోగులకు ఉచిత మందులు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బిక్కిరెడ్డి శివారెడ్డి, పి.శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవాని, ఆరోగ్య మిత్ర సూర్యనారాయణ, వైసీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు మురుగొండ ప్రకాష్, బాల సాని అనిల్, ఉత్తుల దాసు, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిలుకోటి శ్రీనివాస మధు, బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫెక్షన్లపై అప్రమత్తత తప్పనిసరి : డా॥నాగకిషోర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేషంట్ హాస్పిటల్‌లో జాయిన్ అయినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఇన్ఫెక్షన్ సోక కుండా ప్రివెంట్ చేయడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 3వ వారం ఇన్ఫెక్షన్లపై అవగాహన కల్పించడం జరుగుతుందని చీఫ్ క్రిటికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎంజీ నాగ కిషోర్ పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ లో అవేరెనెస్ వీక్‌లో భాగంగా ఒమేగా హాస్పిటల్ ఆధ్వర్యంలో గుంటూరు ఒమేగా హాస్పిటల్ నందు వైద్య బృందం...నర్సింగ్...హౌస్ కీపింగ్ వారికి.. పేషంట్ హై రిస్క్ ఏరియాస్, ప్రొసీజర్, పల్మనాలజీ, గైనిక్, డయాబెటిక్, ఏకో, డైట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర ఇన్ఫెక్షన్ వంటి వాటితో మొత్తం 9 కలర్ స్టాల్స్‌తో కూడిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్టాల్స్‌ను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ రకరకాల ఇన్ఫెక్షన్ డిసీజ్‌లపై హాస్పిటల్‌లో కేర్ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. వైద్యం పొందుతున్న పేషంట్‌కు ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి వైద్య విభాగం వారు అందించే సేవలు ఏవిధంగా ఉంటాయో చిన్న చిన్న ఆక్యుటులతో దృశ్య రూపంగా వివరించినట్లు చెప్పారు. హాస్పిటల్‌లో ఉన్న హౌస్ కీపింగ్ గానీ, నర్సింగ్ విభాగం గానీ, డాక్టర్లు గానీ అందరూ నిత్యం ఇన్ఫెక్షన్ విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇన్ఫెక్షన్ స్టేను తగ్గిస్తే పేషంట్స్ రికవరీ రేటు చాలా తొందరగా జరుగుతుందని డాక్టర్ నాగ కిషోర్ తెలియజేశారు. పేషంట్ ఏ వ్యాధితో వచ్చారో దానికి క్యూర్ చేసి ఎలాంటి ఇన్ఫెక్షన్ సోకకుండా వారి స్వస్థలానికి ఆనందంగా పంపించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ డీవీఎన్ అరుణ, డాక్టర్ పి.హరీష్, డాక్టర్ మహతి, డాక్టర్ డి.శంకర్ మహదేవ్, డాక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ రెడ్డి, డాక్టర్ పి.గీతా రుక్మిణి, డాక్టర్ సీహెచ్ దివ్య, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.